


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి




మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 11 జూలై 2024 పేజీలు 8


నిరుద్యోగుల భవిష్యత్తు కొరకు

## డీఎస్సీ పరీక్షను వాయిదా వేయాలి


హుస్నాబాద్ బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్



వివరాలు 4లో

## చైల్డ్ లేబర్ శాఖల అధికారుల తనిఖీలు

బాల కార్మికుడిని గుర్తించి షాపు యజమానిపై కేసు నమోదు



వివరాలు 5లో

కేంద్ర బిజెపి ప్రభుత్వం

## కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి

- కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్



వివరాలు 8లో

# చికిత్స కంటే... నివారణే మేలు

- జాగ్రత్తలు పాటించకపోతే రోగాల పాలే
- పరిశుభ్రత అత్యంత ఆవశ్యకం
- పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి
- వాన కాలంలో జాగ్రత్తలు పాటించాల్సిందే
- సరైన డైట్, వ్యాయామాలు ముఖ్యమే
- జగదేవపూర్ మండల వైద్యాధికారి సత్య ప్రకాష్



జగదేవపూర్,మేజర్ న్యూస్ గ్రామాల్లో డెంగ్యూ విస్తరిస్తోందని జాగ్రత్తలు పాటించి రాబోయే విషజ్వరాలను తరిమికొట్టే భాద్యత మనందరిపై ఉందని జగదేవపూర్ మండల వైద్యాధికారి సత్య ప్రకాశ్ మాడియాతో బుధవారం రోజున మాట్లాడుతూ అన్నారు. ఈ సందర్భంగా డెంగ్యూ జ్వరం విస్తరిస్తోందని గ్రామాల్లో ఉండే ప్రజలు జాగ్రత్తలు పాటించక పోతే రోగాలపాలవుతారని కావున వారి వారి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా గ్రామంలో ఎవరికైనా తీవ్ర జ్వరం, తలనొప్పి, ఒళ్ళు నొప్పుల లక్షణాలు ఏర్పడినట్లైతే వైద్యులను సంప్రదించాలని జగదేవపూర్ మండల వైద్యాధికారి సత్యప్రకాశ్ సూచించారు. అంతేకాకుండా డెంగ్యూ దోమ మోకాలి ఎత్తు కంటే ఎక్కువ ఎగరదని మోకాలి ఎత్తు భాగం వరకు కొబ్బరి నూనెను ఉదయం, సాయంత్రం మసా చేయాలని సూచించారు. ఎవరికైనా డెంగ్యూ సోకినట్లైతే పచ్చి యాలకుల గింజలు వాడటం మంచిదన్న. ఇలా చేయడం వలన డెంగ్యూ లక్షణాలు నార్మల్ లెవల్ కి వెళ్లి ప్లేట్లెట్ లెవల్ వెంటనే పెరుగుతాయన్నారు. అంతేకాకుండా ఎవరికైనా డెంగ్యూ సాధారణ జ్వరం కారణంగా ప్లేట్ లెట్స్ తక్కువగా ఉంటే హోమియో పతి ఔషధం ఉందని దీనిని నీటిలో 3,లేదా 4చుక్కలు నీటిలో వేసుకొని రెండు రోజుల పాటు త్రాగాలని సూకుచించారు.అంతే కాకుండా వానాకాలం సీజన్లో పరిశుభ్రత అత్యంత ఆవశ్యకనీ అన్నారు.

వనమహోత్సవ కార్యక్రమాన్ని...

## ప్రారంభించిన కార్పొరేటర్





రామచంద్రపురం మేజర్ న్యూస్ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు అధర్ రెడ్డి అన్నారు. ఈరోజు ఎల్ఐజి కాలనీ లో గల పార్క్ ఆవరణ లో మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని డివిజన్ లో ప్రారంభించారు.ఖాళీ ప్రదేశాలలో వీలైనన్ని మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో యు.బి.డి మేనేజర్ సమీరా,ఎల్ఐసజి కాలనీ ప్రెసిడెంట్ యాదగిరి రెడ్డి, డైరెక్టర్లు లక్ష్మణ్,రాంబాబు, రాజలింగం,సర్కిల్ సెక్రెటరీ భాస్కర్ ముదిరాజ్, యూత్ ప్రెసిడెంట్ నరసింహ, మైనారిటీ సెక్రటరీ గౌస్,డివిజన్ మైనారిటీ ప్రెసిడెంట్ అజీముద్దీన్,బి.అర్.ఎస్ సీనియర్ నాయకులు పాటి సత్యానారయణ,దేవేంద్ర చారీ,సంపత్ గౌడ్,తిలవాత్,చిన్న, శేఖర్,మైనారిటీ నాయకులు కుటుబుద్దిన్,జాకిర్,యూత్ నాయకులు రాకేష్,నరేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల భవిష్యత్తు కొరకు డీఎస్సీ పరీక్షను తొంబై రోజులు వాయిదా వేయాలి

## హుస్నాబాద్ బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్




హుస్నాబాద్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల భవిష్యత్తు కొరకు డీఎస్సీ పరీక్షను తొంబై రోజులు వాయిదా వేయాలని బిఎస్పీ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ బుధవారం రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమస్యలు మాట్లాడుతూ నిరుద్యోగులు గత పది రోజులుగా ఉస్మానియా యూనివర్సిటీలో వివిధ ప్రాంతాలలో డీఎస్సీ పరీక్ష వాయిదా వేయాలని, పూర్తిస్థాయిలో గతంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఇరవై ఐదు వేల ఉపాధ్యాయుల ఉద్యోగాలతో భర్తీ చేయాలని పెద్ద ఎత్తున దీక్షలు చేయడం జరుగుతుందన్నారు. గత నెల రోజుల క్రితమే టెట్ పరీక్ష నిర్వహించారని నిరుద్యోగులు మొన్నటి వరకు గ్రూప్ వన్ కు సంబంధించి ప్రిలిమ్స్ ఎగ్జామ్ డిఏఓ, సోషల్ వెల్ఫేర్ అధికారి ఉద్యోగాలకు సంబంధించి పోటీ పరీక్షలు రాయడం జరిగిందన్నారు. తక్కువ టైంలోనే డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో నిరుద్యోగులు ఒత్తిడిలోనవుతారన్నారు. నిరుద్యోగులకు తొంబై రోజుల సమయము ఇచ్చిన తర్వాత పోటీ పరీక్ష పెట్టాలని బీఎస్పీ పార్టీ పక్షాన సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నామన్నారు. పది సంవత్సరాల తర్వాత డీఎస్సీ నిర్వహిస్తున్నందున అందరి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్, సీనియర్ నాయకులు సుధాకర్, నియోజకవర్గ అధ్యక్షులు రాజు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# 17వ వార్డులో ఇంటింటికి మొక్కలు పంపిణీ



హుస్నాబాద్, మేజర్ న్యూస్: హుస్నాబాద్ పట్టణంలో 17వ వార్డులోని శివాలయం వీధిలో వన మహోత్సవ కార్యక్రమం సందర్భంగా బుధవారం ఇంటింటికి పూల, పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న హాజరయ్యారు. చైర్ పర్సన్ మొక్కలను నాటి, ఇంటింటికి పండ్ల, పూల మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం వార్డు ప్రజలతో మాట్లాడుతూ మీ ఇంటికి ఇచ్చిన ప్రతి మొక్కను కాపాడాలని, మీ ఇంటి ముందు పెరుగుతున్న మొక్కలను కూడా సంరక్షించాలని, ప్రతిరోజు నీళ్లు పోయాలని, రోడ్డు మీద ఉన్న మొక్కలను కూడా మన బాధ్యతగా తీసుకొని జాగ్రత్తగా కాపాడాలని, ఇంటి ముందు ఉన్న మొక్కలకు తడి చెత్తతో ఎరువు తయారు చేసి ఆ మొక్కలకు వాడుకోవాలని, ఈరోజు నాటిన మొక్క భవిష్యత్ తరాల వారికి ఎంత ఉపయోగపడుతుందని, మొక్కలు నాటడం వల్ల వాతావరణ కాలుష్యం తగ్గడం, వర్షాలు కురవడం, ఆక్సిజన్ శాతం పెరగడం వంటివి జరుగుతాయని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ , వార్డు కౌన్సిలర్ వల్లపు రాజు, సానిటరీ ఇన్ స్పెక్టర్ బాల ఎల్లం, వనమహోత్సవ సూపర్వైజర్ శంకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవికుమార్, వార్డ్ ఆఫీసర్ భవాని, సృజన్, జవాన్లు సారయ్య, ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

## కనీస వేతనం అమలు చేసి ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలి
## సిఐటియు డివిజన్ సెక్రెటరీ విద్యాసాగర్



మేజర్ న్యూస్ పుల్కల్; వర్కర్ల సమస్యలుసమస్యలు పరిష్కరించి లేబర్ కోట్లు రద్దు చేయాలని కార్మికులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ అన్నారు ఈ సందర్భంగా పుల్కల్ మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎమ్మార్వో కృష్ణ కు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో కీలకంగా విధిస్తున్న స్కీం వర్కర్ల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి అవలంబిస్తున్నాయి కనీస వేతనం ఇవ్వకుండా పెట్టి చాకిరి చేపిస్తున్నాయి తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించి కనీస వేతనం 28వేల రూపాయలు చెల్లించాలని ఈఎస్ఐపి సౌకర్యం కల్పించాలని లేకుంటే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు కృష్ణ పుల్కల్ మండల సీఐటి యు కార్యదర్శి కృష్ణ, వెంకటేశం ,లింగమయ్య తదితరులు పాల్గొన్నారు

# పేద విద్యార్థులకు అండగా ఉంటా

### జిల్లా యూవజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వినయ్ గౌడ్

# పది వేల పుస్తకాలు పంపిణి



అందోల్ మేజర్ న్యూస్ : నిరుపేద కుటుంబాల విద్యార్థులకు ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని జిల్లా యూవజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వినయ్ గౌడ్ అన్నారు. బుధవారం వట్టిపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు సుమారు పదివేల పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో పేద విద్యార్థులకు తన సహాయ సహకారాలు అందిస్తామని, మండల పరిధిలోని చదువుకునేందుకు స్తోమత లేని విద్యార్థులకు మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి , ఆయన కృషితోనే సహాయ సహకారాలు అందించి, చదువుకునేందుకు ప్రోత్సహిస్తానని అన్నారు. ఈ సందర్భంగా పెద్దపట్ల వినయ్ గౌడ్ కు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించి సన్మానించారు. ఆయన వెంట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేశం, మండల అధ్యక్షుడు కాజా ఉన్నారు.

# జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ పుష్ప నగేష్





రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ పుష్పనగేష్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మర్యాదాపూర్వకంగా కలిసి డివిజన్ అభివృద్ధి కొరకు కలవడం జరిగింది.రామచంద్రపురం గ్రామంలో,పలు కాలనీ లో ఉన్న సీసీ రోడ్ సమస్యల గురించి,అలాగే రామచంద్రపురం లో బస్సు రూట్ లో సెంటర్ డివైడర్ తో కూడిన 10 మీటర్ల రోడ్ వేస్తే ఆర్సిపురం ముఖద్వారం ఒక సుందరీకరణగా మారుతుంది అని,కావున ఇంకా సండే మార్కెట్ నుంచి ఈఎస్ఐ రోడ్ వరకు మిగిలి ఉన్న సీసీ రోడ్ పనులు మంజూరు చేయించి,డివైడర్ కూడా వేయించాలి అని సమావేశంలో ప్రధానసమస్య గా చేర్చించడం జరిగింది.జెడ్సి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది.

# ఎంపీ రఘునందన్ రావు శుభాకాంక్షలు తెలిపిన బాలాజీ ఫౌండేషన్ అధ్యక్షులు బలరాం



రామచంద్రపురం మేజర్ న్యూస్ : మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా విజయం సాధించి మొట్ట మొదటి సారిగా భారతి నగర్ ఒకిన డివిజన్ కు విచ్చేసినటువంటి మెదక్ ఎంపీ (ఒఖ) అయినటువంటి శ్రీ రఘునందన్ రావు అన్న గారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం గారు తన మిత్రబృందంతో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపి, నరసింహ, నవీన్ చారి,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫోటో కెమెరా సృష్టికర్త వర్ధంతి



మద్దూర్/మేజర్ న్యూస్ : ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ జాకస్ మండే డాగ్యుర్రే, 173వ వర్ధంతి సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో మద్దూరు మండల ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల గౌరవ అధ్యక్షులు కొరగింజ శేఖర్,ఉపాధ్యక్షులు దాసు మహేందర్, కోశాధికారి జగ్గని దయాకర్, సహాయ కార్యదర్శులు ఇప్పకాయల శ్రీకాంత్, పాకాల కిరణ్ కుమార్ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కార్మిక వ్యతిరేక విధాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి



కొండపాక మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రజా కార్మిక వ్యతిరేకత విధానాలు వెంటనే విరమించుకోవాలని సిఐటియు మండల అధ్యక్షులు జాలిగామ ప్రభాకర్ జిల్లా కమిటీ సభ్యులు బర్మా కొమురయ్య లు తెలిపారు బుధవారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి కార్మికుల కోరికలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహసిల్దార్ దిలీప్ నాయక్ కు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సంస్కరణ లను ప్రైవేటీకరణలు వేగవంతం చేయడానికి చూస్తున్నారని వాటిని వెంటనే క్షమించుకోవాలని డిమాండ్ చేశారు నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలంటే తిరిగి అధికారం చేపట్టగానే అమలుపరచడానికి ముందుకు వెళుతుందని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు కార్మిక కనీస వేతనాలు 26 వేలు నిర్ణయించి వారికి పనికి తగ్గ వేతనం ఇవ్వాలని వారి సమస్యలను పరిష్కరించి ప్రభుత్వాలు ఆదుకోవాలి తప్ప కార్మికులతో ఇట్టి చాక్లెట్ చేయించుకోకూడదని వారు మండిపడ్డారు బీడీ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా ప్రతి కార్మికురాలికి జీవన అభివృద్ధి కల్పించాలని పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చేస్తూ బకాయి పడ్డ వేతనాలు వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీనివాస్ సాయిలు నర్సింలు రవీంద్ర చారి కనకయ్య కనక చారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : 161 జాతీయ రహదారిపై పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది.. స్థానికుల వివరాల ప్రకారం అల్లాదుర్గం మండలం అప్పాజీ పల్లి తండా కు చెందిన వడిత రమేష్ ( 28) తన ద్విచక్ర వాహనంపై పెద్ద శంకరంపేటకు వస్తుండగా హైదరాబాద్ నుండి నారాయణఖేడ్ కి వెళ్తున్న కారు బైకులు వెనుక భాగం నుండి వేగంగా ఢీకొట్టడంతో వడిత రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు.. సంఘటన విషయం తెలిసిన వెంటనే ఏ ఎస్ఐ విఠల్ పోలీస్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

## ప్రభుత్వానికి పరిపాలన చేతగాక బిఆర్ఎస్ పార్టీపై విమర్శలు



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేతకాకనే భారత రాష్ట్ర సమితి పార్టీపై విమర్శలు చేస్తున్నారని, హుస్నాబాద్ బిఅర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల్ని నమ్మించి అధికారం చేపట్టి ఆరు నెలలు గడిచిన ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల దృష్టి మరల్చేందుకు బిఅర్ఎస్ పార్టీ నాయకులపై విమర్శలు చేస్తు కాలం గడుపుతునీదన్నారు. ప్రజలకు చేసింది ఏమి లేదని కనీసం గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు ఇచ్చే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి ఎలా చేర్చుకోవాలి అనే ఆలోచన తప్ప పాలనపై శ్రద్ధ లేదన్నారు. గ్రామ పంచాయతీలలో నిధులు లేక పరిపాలన కుంటుపడిందని నిరుధ్యోగులకు ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితిలో లేదన్నారు. రుణ మాఫీపై ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 వరకు పూర్తి చేయకుంటే రైతులు రోడ్లు ఎక్కుతారని రైతు భరోసాపై అభిప్రాయం పేరిట ఎక్కువ కాలం గడుపకుండా పంట సహాయం అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలపై విద్యార్థి సంఘాలతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలన్నారు.

## పలు వార్డులలో పర్యటించిన బొల్లారం మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో బీరప్ప బస్తి లో ప్రధాన రహదారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు నూతనంగా నిర్మిస్తున్న రోడ్లను, తెలంగాణ మోడల్ స్కూల్లో నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను బొల్లారం మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ, ఏ ఈ శ్రీకాంత్ ల తో కలిసి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ రోజా బాల్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలోని డ్రైనేజీలని, రోడ్లని నాణ్యత గా నిర్మించాలని కాంట్రాక్టర్లకు సూచించారు.కాలనీ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని కొలన్ రోజా బాల్ రెడ్డి స్థానికులకు భరోసా కల్పించారు.కార్యక్రమంలో నబీ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార సముదాయాల్లో చైల్డ్ లేబర్ శాఖల అధికారుల తనిఖీలు

### బాల కార్మికుడిని గుర్తించి షాపు యజమానిపై కేసు నమోదు





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో బుధవారం లేబర్ చైల్డ్ డిపార్ట్మెంట్ అధికారుల బృందం సంయుక్తంగా వ్యాపార సముదాయాలు,పరిశ్రమల్లో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని గాంధీ బొమ్మ ప్రధాన చౌరస్తా సమీపంలోని మాధవ రెడ్డి కాంప్లెక్స్ లోని పలు వ్యాపార సముదాయాల్లో అధికారుల బృందం తనిఖీలు నిర్వహించగా రాందేవ్ కిరాణా షాపులో 14 సంవత్సరాల వయస్సు గల బాలుడిని బాల కార్మికుడిగా గుర్తించి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బాలుడిచేత నిర్బంధంగా పనిచేస్తున్న యజమాని పై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాల మేరకు పారిశ్రామిక వ్యాపార సముదాయాలు,పరిశ్రమల్లో తనిఖీలను చేపడుతున్నట్లు తెలిపారు.ఎవరైనా బాల కార్మికులను పనుల్లో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో చైల్డ్ డిపార్ట్మెంట్ అధికారి యాదగిరి, లేబర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ మల్లేశం, ఎస్సై గోపియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్లో మధ్యాహ్న భోజనానికి పరిశీలించిన ఎమ్మార్వో



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో బుధవారం స్థానిక తహసిల్దార్ సురేష్ కుమార్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాల నేపథ్యంలో సీజన్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున విద్యార్థులకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. అదేవిధంగా పాఠశాలలో పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానమాలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర్ గౌడ్, ఉపాధ్యాయులు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బడి బయట పిల్లలను బడిలో చేర్చిన ఉపాధ్యాయులు



రామాయపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల పరిధిలోని నస్కల్ గ్రామ శివారులో గల పౌల్ట్రీ ఫామ్ లో పనిచేసే కార్మికుల పిల్లలను గుర్తించి గ్రామంలోని హరిజనవాడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లం, ఆధ్వర్యంలో పాఠశాలలో చేర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో ఉచిత ఇంగ్లీష్ విద్యతో పాటు ఏకరూప దుస్తులను అందిస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు పాఠశాలలో చేర్పించడంతో పలువురు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ హేమలత,అంగన్వాడీ కార్యకర్త పద్మ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

